క్లుప్తంగా

హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న ఎస్సై ప్రసాద్, సాన రామకృష్ణారెడ్డి, టీం సభ్యులు

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన నగునూరి అనిల్‌గౌడ్ మొదడులో రక్తం గడ్డ కట్టడంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ సేకరించిన రూ.1.65లక్షలు అనిల్ తండ్రి నర్సయ్యకు గురువారం కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనిల్‌కు చికిత్స కోసం రూ.4లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఇప్పటికే రూ.2లక్షలు ఖర్చుపెట్టి అనిల్‌కు వైద్యం చేయించారు. బాధితుడి తండ్రి నర్సయ్య ఆర్థికసాయం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకుడు నారగోని సతీశ్‌గౌడ్‌కు విన్నవించారు. కాగా టీం సభ్యులు సోషల్ మీడియాతో సేకరించిన డబ్బులు అందజేశారు. విజయ్, లక్ష్మీరాజం, శివ, జాకీర్, శ్రీనివాస్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

డ్రైనేజీ శుభ్రం



శుభ్రం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఏరియా అల్లూరులోని న్యూమిలీనియం స్కూల్ ఎదుట నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వాల్ నుంచి మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. దీనిపై బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'రోడ్డుపై పారుతున్న మురుగు నీరు' అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శానిటరీ సూపర్‌వైజర్ సారయ్య గురువారం సిబ్బందితో కలిసి డ్రైనేజీ వాల్‌కు మరమ్మతు చేయించి డ్రైనేజీని శుభ్రం చేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా డ్రైనేజీని శుభ్రం చేశారు. లోపల పైపులు పగిలి ఉండడంతో మళ్లీ మురుగు నీరు బయటకు వచ్చే అవకాశం ఉంది. పగిలిన పైపులు తొలగించి కొత్త పైపులు బిగించాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డు నిర్మాణం చేపట్టాలి

ముత్తారం: మండలంలోని ఓడేడు నుంచి మంథనికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసమైనా నిర్మాణం చేపట్టడం లేదని గురువారం బీజేపీ నాయకుడు బిరుదు గట్టయ్య, పారుపల్లి మాజీ సర్పంచ్ ఒడ్నాల రాజు నిరసన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇసుక లారీలతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైందన్నారు. అయితే ప్రభుత్వాలు మారినా రోడ్డు పరిస్థితి మారడం లేదని వాపోయారు. నిధులు మంజూరయ్యాయని ప్రకటించిన ప్రభుత్వం నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. త్వరంగా రోడ్డు నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

29న జిల్లాస్థాయి చదరంగం పోటీలు

పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్: జిల్లాస్థాయి అండర్–15 చదరంగం పోటీలను 29న పట్టణంలో నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, భాను విజయానంద్ తెలిపారు. పెద్దపల్లిలోని గాయత్రీ విద్యానికేతన్‌లో ఉదయం 9గంటలకు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. అలాగే వివిధ కేటగిరీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు ఉంటాయన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట చెస్ బోర్డులు, పావులు తెచ్చుకోవాలన్నారు. వివరాలకు 95153 42207, 99891 98432, 80966 59481 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న గౌడసంఘం నాయకులు

గోదావరిఖనిటౌన్: స్థానిక గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడు తాడూరి శ్రీనివాస్ ఇటీవల అకాల మరణం చెందాడు. తోటి గీత కార్మిక సహకార సంఘం నాయకులు గురువారం స్థానిక తిరుమలనగర్‌లోని శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.1,12,000 అందజేశారు. గౌడ సంఘం నాయకులు బాలసాని స్వామిగౌడ్, వంగ శ్రీనివాస్‌గౌడ్, సురేందర్ గౌడ్, బెండె నాగభూషణంగౌడ్, కదిర సత్తయ్య, యాదగిరి, మద్ది శ్రీనివాస్, రామ్మూర్తి, అంజయ్య, కృష్ణ, బుర్ర శ్రీను పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



గోదావరిఖని: పాల్గొన్న ఏసీపీ రమేశ్



మంథని: 2కే రన్‌లో శ్రీనుబాబు, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



కమాన్‌పూర్: ర్యాలీ ప్రారంభిస్తున్న సీఐ ప్రసాదరావు

గోదావరిఖని: మత్తు పదార్థాలకు బానిస కావొద్దని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ కోరారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం వన్‌టౌన్‌పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, వన్‌టౌన్ ఎస్‌ఐలు రమేశ్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంథని: మత్తు పదార్థాల నిర్మూలనకు అందరూ పాటుపడాలని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. పోలీస్‌శాఖ మంథని సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్‌లో వారు పాల్గొన్నారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్, మంథని సీఐ రాజు, గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్‌ఐ రమేశ్, ముత్తారం ఎస్సై నరేశ్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలో ర్యాలీని గోదావరిఖని ఏసీపీ రమేశ్, టూటౌన్ సీఐ ప్రసాద్‌రావుతో కలిసి ప్రారంభించారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి హైస్కూల్‌లో నిర్వహించిన ర్యాలీలో ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై స్వామి, ఏఎస్సై పాల్గొన్నారు.

జూలపల్లి: జూలపల్లిలో ఎస్‌ఐ సనత్ కుమార్ ర్యాలీ నిర్వహించారు. తేలుకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు.

సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలో ఎస్సై శ్రావణ్‌కుమార్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ యాకన్న, ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ధర్మసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఫెర్టిలైజర్‌సిటీ: ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో కమాన్‌పూర్ ఎస్సై కొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు జెండా ఊపీ ర్యాలీని ప్రారంభించారు. కమాన్‌పూర్ ఎస్సై–2 రవళి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ఎంఈవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్మారం: మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ధర్మారం ఎస్సై శీలం లక్ష్మణ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్‌శెట్టి పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక సెక్రెడ్ హార్ట్ పాఠశాల విద్యార్థులకు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అవగాహన కల్పించారు. ఎస్‌ఐ రమేశ్ పాల్గొన్నారు.

ఓదెల: ఓదెలలో పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

పార్టీ పటిష్టతకు పాటుపడే క్యాడర్‌కు గుర్తింపు



మంథని: మాట్లాడుతున్న శ్రీనుబాబు

మంథని: పార్టీ పటిష్టతకు పాటుపడే క్యాడర్‌ను కాంగ్రెస్ సరైన సమయంలో గుర్తిస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. మంథని ఎమ్మెల్యే క్యాంపు ఆవరణలో గురువారం సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పార్టీకి అండగా ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, టీపీసీసీ పరిశీలకులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్ ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

రామగిరి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని గ్రామ, మండల అధ్యక్ష పదవులు, నామినేటేడ్ పదవుల ఎంపిక కోసం పరిశీలకులు టీపీసీసీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న, వైనాల రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిపాక సుజాత, నాయకులు ఇనగంటి భాస్కర్‌రావు, తోట చంద్రయ్య, కొరుకొప్పుల తులసీరాం, చిందం మహేశ్, కొప్పుల గణపతి, ఆరెల్లి కొమురయ్యగౌడ్, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, మట్ట రాజ్‌కుమార్, అవినాష్‌గౌడ్, కండె పోచం, సందెల కుమార్, బంక్ మల్లేశ్, కన్నూరి సంపత్, ఆసం రాజు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ నాయకుడు, సింగరేణి కార్మికుడు నాచగోని దశరథంగౌడ్ అన్‌ఫిట్‌తో రిటైర్మెంట్ తీసుకున్న సందర్భంగా ఆయనను సన్మానించారు. గురువారం ఆర్జీ–ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్యాలయంలో ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ ఎండీ అక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలి

గోదావరిఖని: ఇండియన్, భారత్ కనెక్షన్ ఉన్న సింగరేణి ఉద్యోగులు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాలని ఆర్జీ–1 పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. సంస్థ ఆదేశాల మేరకు ఉద్యోగులంతా తమ కనెక్షన్ డాటా అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరన్నారు. జూలై10లోగా కేవైసీ అప్‌డేట్ చేసుకోని వారికి రీఫిల్లింగ్ సమయంలో ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు. డెలివరీ బాయ్ వద్ద ఉన్న మొబైల్ యాప్ ద్వారా అప్డేట్ చేసుకోవాలన్నారు.

ఆహారపదార్థాల తయారీలో నాణ్యత పాటించాలి



తనిఖీ చేస్తున్న జోన్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష

జ్యోతినగర్: గోదావరిఖని, ఎన్టీపీసీ రామగుండం ప్రాంతాల్లోని పలు రెస్టారెంట్ల నిర్వాహకులు ఆహార పదార్థాల తయారీలో నాణ్యత పాటించాలని, పెద్దపల్లి ఇన్‌చార్జి, జోన్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష సూచించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలోని జేజే ఫ్యామిలీ రెస్టారెంట్‌లో బృందం గురువారం ఆమె తనిఖీలు చేపట్టారు. రెస్టారెంట్ కిచెన్‌లో నిల్వ ఉంచిన ఆహారపదార్థాలతో పాటు పలు పౌడర్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రెస్టారెంట్‌లో పలు ఆహారపదార్థాలను గుర్తించి వాటిని తదుపరి పరీక్షల నిమిత్తం సేకరించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాణ్యత లేని ఆహారపదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో గురువారం యాదవసంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. యాదవ సంఘం నాయకులు తువ్వ సతీశ్‌యాదవ్, అట్ల శ్రీనివాస్, లక్ష్మయ్య, రంజిత్ పాల్గొన్నారు.

సుల్తాన్‌పూర్‌లో..



ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో గురువారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ, పోచమ్మ దేవతలకు బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలతో పెద్దమ్మ, పోచమ్మ ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించారు. మహేశ్, కొమురయ్య, రాములు, రవి, రాజు, లక్ష్మన్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

జ్యోతినగర్: దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు యాజమాన్యానికి జులై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును గురువారం అందించారు. జేఏసీ నాయకులు లక్ష్మణ్ సత్యం, నాగభూషణం, సత్యం, రాజమల్లయ్య పాల్గొన్నారు.

• కేజ్‌వీల్స్ రోడ్డెక్కితే భారీ జరిమానా

రామగుండం: పట్టణ, గ్రామీణ రహదారులపైకి రైతులు కేజ్‌వీల్స్ బిగించిన ట్రాక్టర్లతో రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు చేపట్టాలని అంతర్గాం తహసీల్దార్ రవీందర్‌పటేల్ ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్డుపై గుర్తిస్తే తొలిసారి రూ.5వేలు, రెండోసారి రూ.10వేలు, మూడోసారి రూ.20వేలు జరిమానా విధిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్గాం ఎంపీడీవో బైరి వేణుమాధవ్, సూపరింటెండెంట్ మామిడాల కరుణాకర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శ్రీమాన్, గుంట రమేశ్, పీఆర్ ఏఈ శ్రీనివాస్ ఉన్నారు.

• హాస్టల్ వంటగదులు పరిశుభ్రంగా ఉండాలి

సుల్తానాబాద్: ప్రభుత్వ హాస్టల్ గదులు, వంటగదులు పరిశుభ్రంగా ఉన్నప్పుడే విద్యార్థులకు ఎలాంటి రోగాలు దరిచేరవని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్‌ఈవో మహమ్మద్ ఖాజా అనుసోద్దిన్ అన్నారు. మండల కేంద్రంలోని హాస్టల్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వార్డెన్ అంజయ్య తదితరులు ఉన్నారు.

• మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

ధర్మారం: మండలంలోని బంజేరుపల్లికి చెందిన మందపెల్లి రాజేశ్వరి అనారోగ్యంతో మరణించారు. కాగా గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు పుస్కూరి రామారావు, అమరొపెల్లి నారాయణ, ఆవుల శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్ దేవి వంశీ, ఆవుల వేణు ఉన్నారు.

• పిచ్చిమొక్కల తొలగింపు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ ఆదేశాలతో కార్పొరేషన్ 14వ డివిజన్ ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలోని పిచ్చిమొక్కలను గురువారం తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగు నాగభూషణం, సూపర్‌వైజర్ శ్రీనివాస్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వి.శ్రీనివాస్, పీఈటీ మాధవి పాల్గొన్నారు.

• వైద్యసేవలు వినియోగించుకోండి

మంథని: మాతాశిశు వైద్యసేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ శ్రీధర్ కోరారు. మంథని మండలానికి చెందిన మహిళ ఇటీవల స్థానిక మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ కాగా రక్తకణాలు తక్కువగా ఉండడంతో గైనకాలజిస్ట్ సోనీ జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడి మాతాశిశు ఆస్పత్రి వైద్యులు గురువారం ఆపరేషన్ చేయగా ఆమెకు ఆడశిశువు జన్మించిందని గైనకాలజిస్ట్ అనసూయ, అనస్తీషియా డాక్టర్ రామం తెలిపారు. ఈ ఆపరేషన్‌కు కృషి చేసిన వైద్యులను ఆయన అభినందించారు.

• మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

సుల్తానాబాద్: మున్సిపల్ కమిషనర్‌గా తిప్పరాజు రమేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి జిల్లా మీర్‌పేట్ నుంచి బదిలీపై సుల్తానాబాద్‌కు వచ్చారు. మేనేజర్ అలీమొద్దీన్, సిబ్బంది ఆయనను పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

• సీసీరోడ్డు పనులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఏరియాలోని హనుమాన్‌నగర్ నుంచి ఇందిరానగర్ వరకు గురువారం కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ నాయకులతో కలిసి సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. రాజు, చక్రపాణి, దామోదర్‌రావు, కేశవులు, ఓదెలు పాల్గొన్నారు.

• శ్రీకాశీ విశ్వేశ్వరాలయంలో శ్రీవారాహిదేవి నవరాత్రులు

రామగుండం: అబాది రామగుండంలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో గురువారం నుంచి శ్రీవారాహిదేవి గుప్త నవరాత్రుల పూజలు ప్రారంభమయ్యాయని ఆలయ పూజారి బ్రహ్మశ్రీ గొల్లపల్లి విజయకుమారాచార్యులు తెలిపారు.

• ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఎలిగేడు: ఎమ్మార్పీస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. ఎలిగేడు మండల సమావేశం గురువారం నిర్వహించారు. జూలై 7న జెండా ఆవిష్కరణ, ఆవిర్భావ వేడుకల సభలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కోఇన్‌చార్జి శంకర్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ, మండల ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మన్, కోఇన్‌చార్జి అడ్లూరి గంగారాం, మండల అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్, దుర్గయ్య, పోచయ్య, బాపయ్య, బంగ్లా శ్రీనివాస్, వినోద్, శంకర్, సదానందం, గణేశ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీకి ఎల్‌ఈడీ బల్బులు అందజేత

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీకి కమాన్‌పూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 100 ఎల్‌ఈడీ బల్బులను క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అందజేశారు. పంచాయతీ కార్యదర్శి శంకర్, నల్లవెల్లి శంకర్, మచ్చగిరి రాము, చొప్పరి సంతోష్, బబ్బార్‌ఖాన్, బండ సాయిశంకర్, రెబల్ రాజ్‌కుమార్ ఉన్నారు.

భూ కబ్జాపై క్షేత్రస్థాయి పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎగ్లాస్‌పూర్‌లో ప్రభుత్వ భూములతో పాటు సదరు భూముల మధ్యలో ఉపాధి నిధులతో వేసిన రోడ్డును యథేచ్ఛగా కబ్జా చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీనిపై సాక్షి దినపత్రికలో 'యథేచ్ఛగా భూకబ్జా' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, ఈజీఎస్ అధికారులు స్పందించారు. అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్‌పటేల్, రెవెన్యూ పరిశీలకులు గుంట రమేశ్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ తూడూరి తిరుపతిగౌడ్ గురువారం క్షేత్ర పరిశీలన చేపట్టారు. స్థానిక రైతులను విచారణ చేసిన తహసీల్దార్ ప్రాథమిక నివేదికను కలెక్టర్ కోయ శ్రీహర్షకు నివేదించారు. ఉపాధి నిధులతో 2019లో 12 ఫీట్ల వెడల్పుతో రోడ్డు వేయగా ఇరువైపులా ఉన్న రైతులు సదరు రోడ్డును కబ్జా చేయడంతో ప్రస్తుతం 8ఫీట్లకు చేరిందని ధృవీకరించారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ పేర్కొన్నారు.

సింగరేణి వార్తలు

గనులను సందర్శించిన డీఎంఎస్ అధికారులు



గనిలోకి వెళ్తున్న డీఎంఎస్ అధికారులు

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా జీడీకే–1వ, 3వ గనిని డీఎంఎస్ ఎలక్ట్రికల్ రాజ్‌కుమార్, డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ కోమల్‌చౌదరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా భూగర్భ గనిలోనీ 4సీమ్, 4/24ఏ డీపిల్లరింగ్ ప్యానెల్, 4 సీమ్ 36 లెవల్ సబ్‌స్టేషన్ తనిఖీ చేశారు. రక్షణ పట్ల తీసుకున్న జాగ్రత్తలను పరిశీలించారు. డీఎంఎస్ వెంట ఏజెంట్ రమేశ్, గ్రూప్ ఇంజినీర్ ఓదెలు, ఫిట్ ఇంజినీర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుంది



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నేత ధర్మపురి

గోదావరిఖని: ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని ఆ యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. ఆర్జీ–1 సీఎస్పీలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి భవిష్యత్, కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోరాటం చేస్తామన్నారు. జీడీకే–1 సీఎస్పీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గేట్ మీటింగ్‌లో నాయకులు బత్తుల పోషం, గడ్డం కృష్ణ, మల్లికార్జున్, పుట్ట రమేశ్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్వార్టర్ కేటాయింపులో ఏరియాకు ప్రాధాన్యమివ్వాలి

గోదావరిఖని: క్వార్టర్ కేటాయింపులో ఏరియా కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. క్లరికల్, ఫిట్టర్, ఫోర్‌మెన్, ఎలక్ట్రీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. నాయకులు కె.స్వామి, రంగు శ్రీనివాస్, మహేశ్, మల్లికార్జున్, వెంకట్‌రెడ్డి, రాజు, అధికారులు గోపాల్‌సింగ్, రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్‌లో అంబులెన్స్ పాత్ర కీలకం

గోదావరిఖని: తీవ్ర అస్వస్థతకు గురైన గోల్డెన్ అవర్‌లో చికిత్స అందడానికి అంబులెన్స్ పాత్ర కీలకమని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని జీడీకే–11వ గనిపై 24గంటలు అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు. గనిపై ఏదైనా ప్రమాదం జరిగినా లేదా అకస్మాత్తుగా అస్వస్థతకు గురైతే ఏరియా హాస్పిటల్ నుంచి అంబులెన్స్ వచ్చేందని, దీంతో విలువైన సమయం కోల్పోతున్నామన్నారు. దీన్ని నివారించేందుకు గనిపైనే అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లారీ యజమానులను ఆదుకోవాలి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం బొగ్గును వ్యాగన్ల ద్వారా రవాణా చేసే నిర్ణయాన్ని మానుకొని తమకు అవకాశం కల్పించాలని రామగుండం కార్పొరేషన్ లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ చర్లపల్లి జైలు సమీపంలో బొగ్గు స్టాక్ పాయింట్ పెట్టి వ్యాగన్ల ద్వారా బొగ్గు రవాణా చేయాలని చూస్తోందన్నారు. సింగరేణి బొగ్గు రవాణా మీద ఆధారపడి 25లారీ సంఘాల్లోని దాదాపు 30వేల కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. ఇలాంటి ప్రతిపాదనలు ఉంటే సింగరేణి యాజమాన్యం విరమించుకోవాలని కోరారు. లారీ యాజమానులకు జరిగే నష్టంపై కోల్‌బెల్ట్‌లోని ఎమ్మెల్యేలు స్పందించి తమకు అండగా నిలవాలన్నారు. సమావేశంలో నాయకులు బాబురావు, సీతయ్య, నరసింహారెడ్డి, మేకల రవి, తిరుపతి, తరుణ్, గోపి, రాము, కుమారస్వామి, రాజేశం, రాంచందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వైభవంగా పెద్దమ్మతల్లి బోనాలు



ధర్మారం: బోనాలతో భక్తులు



ఓదెల: బోనాలతో మహిళలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం అందుగులపల్లిలో గురువారం పెద్దమ్మతల్లికి బోనాలతో ముదిరాజ్ కులస్తులు మొక్కులు చెల్లించారు. ఏసీపీ కృష్ణ ఆలయంలో పూజలు చేశారు. గ్రామపెద్దలు గుండ లక్ష్మీనారాయణ, చంద్రయ్య, తలారి సాగర్, రాజయ్య, సదయ్య ఉన్నారు.

ఓదెలలో..

ఓదెల: ఓదెలలో ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ మహిళలు బోనాలతో పెద్దమ్మగుడి వరకు వెళ్లి నేవేద్యంతో మొక్కులు చెల్లించారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ముదిరాజు సంఘం అధ్యక్షుడు మంద కొమురయ్య పాల్గొన్నారు.

కొత్తూరులో..

ధర్మారం: మండలంలోని కొత్తూరులో ముదిరాజ్ కుల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లి బోనాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.

జూలపల్లిలో..

జూలపల్లి: ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం జూలపల్లిలో పెద్దమ్మతల్లికి బోనాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దమ్మతల్లి ఆలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. కూసి రాజయ్య, అజయ్, నర్సయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో మైసమ్మతల్లికి మొక్కులు



మొక్కులు చెల్లిస్తున్న అసోసియేషన్ సభ్యులు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో గురువారం ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మైసమ్మకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా దారి మైసమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సంకెన్ల లక్ష్మీనర్సయ్య, శంకర్, ట్రాక్టర్ ఓనర్స్ సంఘం సభ్యులు ఉన్నారు.

వేధింపులకు గురైతే సమాచారం ఇవ్వండి

పెద్దపల్లిరూరల్: మహిళలు, యువతులను వేధింపులకు గురి చేసే ఆకతాయిల సమాచారాన్ని 63039 23700 నంబర్‌కు అందిస్తే సత్వరమే స్పందించి చర్యలు తీసుకుంటామని షీటీం ఇన్‌చార్జి లావణ్య అన్నారు. పెద్దపల్లిలోని ఎంజేపీ స్కూల్‌లో గురువారం మహిళల భద్రత, డ్రగ్స్, మత్తు పదార్థాల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. షీటీం సభ్యులు సురేశ్, స్నేహలత, భరోసా కోఆర్డినేటర్ అశ్రిత, ప్రిన్సిపాల్ మణిదీప్తి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం రాత్రి స్థానిక అడ్డగుంటపల్లి ఎస్ఎస్ బాంకెట్ హాల్‌లో జరిగింది. అధ్యక్షుడిగా మామిడిపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు విజేందర్, ట్రెజరర్‌గా కొలిపాక సతీశ్ ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులు బంక రామస్వామి, శేగంటి నరేశ్, నార్ల ప్రసాద్, మల్లికార్జున్, కోదాటి ప్రవీణ్, జయప్రకాశ్ చౌడ, గుంత వినోద్, బొల్లం అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.